

కనిగిరి: జెండా ఆవిష్కరిస్తున్న పార్టీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్, పక్కన జెడ్పీటీసీ, ఎంపీపీ



కనిగిరి : జెండా ఆవిష్కరణ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సాల్మన్



పామూరులో అశ్వాలపై దేశనాయకుల వేషధారణ శోభాయాత్ర

మురిసిన మువ్వన్నెల జెండా

- ఘనంగా గణతంత్ర వేడుకలు
- అతి పెద్ద రాజ్యాంగ సృష్టికర్త అండేడ్కర్‌కు ఘన నివాళి

పామూరు: ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని అందించి.. నవ భారత నిర్మాణానికి విశేష కృషి చేసిన డాక్టర్ బీఆర్ అండేడ్కర్‌కు ఘన నివాళులర్పించారు. రిపబ్లిక్ డే పురస్కరించుకుని శుక్రవారం వాడవాడలా జాతీయ జెండాలు ఆవిష్కరించారు. దేశ అభ్యున్నతికోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని తహసీల్దార్ ఆవుల సురేష్, ఎంపీడీఓ టొట్ల శ్రీనివాసులు, సీఐ యం.రామానాయక్, ఎంఈవో గరికపాటి కరుణ కుమారిలు పేర్కొన్నారు. 75వ గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంఈవో జి.కరుణకుమారి, ఈవోఆర్డీ కేఎల్ శ్రీనివాసరావు, సీఐ యం.రామానాయక్, వి.బ్రహ్మానందరెడ్డి, కటకం సజన, ఏవో కంచం రాధ, డాక్టర్ సుబానిబాష జెండా వందనం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన కోటాటం , దేశనాయకుల వేషధారణ అలరించాయి. ఆర్ఐ మల్లికార్జునరావు, సర్వేయర్ స్నేహ, డిప్యూటీ తహసీల్దార్ పృథ్వీరాజ్, డాక్టర్ గద్దే హేమసుధ, సర్పంచ్ రాగమ్మ, ఏపీవో మాల్యాద్రి, హౌసింగ్ ఏఈ రాజగోపాల్‌రెడ్డి, బి.శ్రీనివాసరెడ్డి, బి.జయరామిరెడ్డి, కల్లూరి రామిరెడ్డి, అంబటి కొండారెడ్డి, పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలో 75వ గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.
ఎంపీపీ గాయం సావిత్రి, తహసీల్దార్ పుల్లారావు, సింగిల్ విండో అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులరెడ్డి జెండా వందనం చేశారు. ఆటలపోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎంపీపీ గాయం సావిత్రి, ఎంపీడీఓ కె.లలిత, తహసీల్దార్ పుల్లారావు గణతంత్ర వేడకలు ప్రత్యేకతను గురించి వివరించారు. గాయం బలరామిరెడ్డి, యక్కంటి శ్రీనివాసులురెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, సర్పంచ్ కత్తి రాజారావు, ఎంఈఓ జి.పెద్దిరాజు, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, జీవీ సురేష్‌బాబు,ఏఈ చెన్నకేశవులు, గాయం ఈశ్వరమ్మ, ఏపీఓ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ యక్కంటి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): తహసీల్దార్ షేక్ నాగూర్‌మీరా, మండల పరిషత్ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ షేక్.ఖాదర్‌బీ, ఎంఈవోలు జె.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి, ఎస్ఐ పి.అనిల్‌కుమార్ తదితర అధికారులు జెండా వందనం చేశారు. ఈవోఆర్డీ కె.సుందరరామయ్య, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, బొర్రాజు రమణయ్య, డాక్టర్ షేక్ గౌస్, పులి చంద్రశేఖర్, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

పీసీపల్లి: ప్రతి ఒక్కరూ మహానేత ఆశయాల సాధనకు కృషి చేయాలని ఎస్సై జి. కోటయ్య తెలిపారు. శుక్రవారం రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులతో కలిసి పోలీస్ స్టేషన్‌లో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. ఎంఈఓలు సంజీవ్, శ్రీనివాసరావు, ఎంపీడీఓ శ్రీనివాస రెడ్డి, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ జెండా వందనం నిర్వహించారు.

వెలిగండ్ల: ఎంపీపీ రామన మహాలక్ష్మి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి 1949లో భారత ప్రభుత్వానికి సమర్పించారన్నారు. కొట్టాలపల్లి ప్రాథమిక పాఠశాలలో రామన భాస్కర్ రెడ్డి ఒక జత వైట్ స్కూల్ యూనిఫాం ఉచితంగా అందచేశారు. ఎంపీడీఓ టి. సుకుమార్, తహసీల్దార్ ఎస్.వాసు, ఎంఈఓలు దాసు ప్రసాద్, దేవిరెడ్డి రామిరెడ్డి, ఏపీఓ శ్రీనివాసనాయక్, ఎంపీటీసీ సభ్యులు చిలకల వెంకటేశ్వరరెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, వై. నాగూర్‌యాదవ్, యెలికె రమణయ్య, మేడం ఆదిరెడ్డి, హెచ్ఎం పాల్గొన్నారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత నాయకులు జేపీ రాజు, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గూడూరి శేఖర్, సీఐటీయూ నాయకులు రాయళ్ల మాలకొండయ్య పాల్గొన్నారు.

కొండపి(సింగరాయకొండ): కొండపి నియోజకవర్గంలో శుక్రవారం రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ పాండురంగారావు జెండా ఆవిష్కరించారు. ఎస్సై కె నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు. జాతీయ బీసీ ప్రజా చైతన్య వేదిక అధ్వర్యంలో బీసీ నేత వీరబ్రహ్మాచారి జెండాను ఆవిష్కరించారు. కె ఉప్పలపాడు ప్రాథమిక పాఠశాలలో హెల్పింగ్ హాండ్స్ యూత్ ఫౌండేషన్ అధ్వర్యంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఎంఎస్ఆర్ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ స్వామి దాసు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సింగారావు, మండల పరిషత్ కార్యాలయంలో రమణమూర్తి, ఎమ్మార్సీలో ఎంఈఓ సురేఖ జాతీయ జెండా ఆవిష్కరించారు.

సింగరాయకొండ: స్థానిక ఆర్ఎస్ ప్రాథమిక పాఠశాలలో వాసవి క్లబ్ అధ్యక్షుడు బచ్చు కోటేశ్వరరావు, వనితా క్లబ్ అధ్యక్షురాలు యేల్చూరి భవాని ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి శ్రీనివాసులు అచ్యుత చెంచు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఉష, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ షేక్ జమీఉల్లా, సర్కిల్ కార్యాలయంలో సీఐ దాచేపల్లి రంగనాథ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రీరామ్, సెబ్ కార్యాలయంలో సీఐ నరహరి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

టంగుటూరు: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సంజీవరావు, పొగాకు వేలం కేంద్రంలో ఏఎస్ శ్రీనివాసరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రత్నజ్యోతి జెండా ఆవిష్కరించారు. బీసీడి వెంకట నరసయ్య, తులసమ్మ జ్ఞాపకార్థం వారి కుమార్తె పోతుల ప్రేమ కుమారి విద్యార్థులకు రూ.20 వేల నగదు బహుమతి అందించారు.

మర్రిపూడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈఓఆర్డీ సాంబశివరావు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ హరిబాబు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శివబసవరాజు, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ సీహెచ్ వెంకటేష్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ సభ్యురాలు మాకినేని సుధారాణి వెంకట్రావు, విద్యుత్ కార్యాలయంలో రామకృష్ణారెడ్డి, పశువైద్యశాలలో డాక్టర్ శ్రావణి జెండా ఎగురవేశారు.

పొన్నలూరు: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కల్పన, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సాంబశివయ్య జెండాను ఎగురవేశారు. పొన్నలూరు జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు చేతుల మీదగా బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ చెర్మన్ గొల్లపూడి రవణయ్య, మాజీ నీటి సంఘం అధ్యక్షులు కంచర్ల రవణయ్య, మాజీ సర్పంచ్ కంచర్ల మాలకొండయ్య, పల్లపోతు రమేష్, కొండపి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జరుగుమల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కె.జలజాక్షి, ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారయణ, రెవెన్యూ కార్యాలయంలో డీటీ అరుణ, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓ కందుకూరి చిరంజీవి, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ బత్తుల నాగేంద్ర వదన్, పీహెచ్‌సీలో డాక్టర్ కె.కావ్య జెండా ఆవిష్కరించారు. పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు

కనిగిరి రూరల్: మహనీయుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్య ఫలాలని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజక వర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ ఆఫీసులో జాతీయ జండా ఆవిష్కరణ చేసిన అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీ దంతులూరి ప్రకాశం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎస్. మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్దన్ రెడ్డి, ఆర్ మాణిక్యరావు, కౌన్సిలర్లు శ్రీరాం సతీష్, ఖాశింసా,దేవకి రాజీవ్, తిరుపతయ్య, పులి శ్రీను, ఎస్‌కే ఖాజా, దేవరాజ్, దాసరి మురళీ, చింతం శ్రీనివాసుల యాదవ్, పెన్నా ఏడుకొండలు, కటికల వెంకట రత్నం, మూలే గోపాల్‌రెడ్డి, దాదిరెడ్డి మాల కొండారెడ్డి, సదా, మీరావలి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మాలీ యాదవ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు. వైఎస్సార్ భవన్‌లో, మున్సిపల్ ఆఫీసులో, ఏఎంసీ కార్యాలయాల్లో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫూర్, ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ ప్రకాశం, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎస్‌కే చాంద్ బాషా(బుజ్జీ), వైస్ చైర్మన్‌లు పులి శాంతి, ఆర్ మాణిక్యరావు, దేవకి సత్యావతి, తమ్మినేని సుజాతరెడ్డి, సత్యావతి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు జిలానీ, జానీ, సయ్యద్ రసూల్, రామనబోయిన శ్రీనివాసులు యాదవ్, మన్సూర్, ద్రోణాదుల చెంచులు, డైరెక్టర్లు చెరుకూరి చిన కాశయ్య, సీహెచ్ కిషోర్, కంటు గురవయ్య, కౌన్సిలర్లు, డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: ఆర్డీఓ ఆఫీసులో ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, కనిగిరి, హెచ్ఎంపాడు పోలీస్ స్టేషన్లలో సీఐ శివరామకృష్ణారెడ్డి, ఎస్సైలు కే మాధవరావు, శివనాగరాజులు జెండా ఆవిష్కరణ చేశారు. వాగుపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు విశ్రాంత హెచ్ఎం ఆంజనేయుల రెడ్డి రూ. 5వేల విరాళం అందచేశారు. సర్పంచ్ మూలే గోవిందరెడ్డి, హెచ్ఎం ఖాదర్‌బాషా పాల్గొన్నారు. జూనియర్ సివిల్ జడ్జి కె. భరత్ చంద్ర జాతీయ జెండా ఆవిష్కరించారు. పాశం పిచ్చయ్య, బాలనారాయణ పాల్గొన్నారు.



సీఎస్‌పురం: తహసీల్దార్ కార్యాలయంవద్ద జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా



పీసీపల్లి: జెండా ఎగురవేస్తున్న ఎస్సై కోటయ్య



సింగరాయకొండలో విద్యార్థుకు బహుమతులు అందజేస్తున్న వాసవీ క్లబ్ ప్రతినిధులు



కొండపి పోలీస్‌స్టేషన్‌లో జెండా ఎగురవేస్తున్న సీఐ పాండురంగారావు



టంగుటూరు జూనియర్ కాలేజీలో విద్యార్థులకు నగదు బహుమతి



వెలిగండ్లలో ఎంపీపీ రామన మహాలక్ష్మి



జెండా ఆవిష్కరణలో ఆర్డీఓ జాన్ ఇర్విన్



టంగుటూరులో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సంజీవరావు



జరుగుమల్లిలో తిరంగా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ జలజాక్షి



మర్రిపూడిలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ హరిబాబు



హెచ్ఎంపాడులో బహుమతులు ప్రదానం చేస్తున్న ఎంపీపీ గాయం, తదితరులు



పొన్నలూరులో ప్రశంస పత్రాలు అందజేస్తున్న జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు

ఉత్తమ సేవలకు ప్రశంస పత్రాలు



ప్రశంస పత్రం అందుకుంటున్న ఎంపీడీవో రామచంద్రరావు, సర్పంచ్ ఖాదర్‌బీ బుజ్జి ,డాక్టర్ షేక్ గౌస్,హెడ్‌కానిస్టేబుల్ వై.ప్రసాద్, ప్రశంస పత్రం అందుకుంటున్న కేటీవీ నరసింహారావు, ప్రశంసపత్రం అందుకుంటున్న ఐఈఆర్టీ రాజారెడ్డి, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ , ఫార్మాసిస్ట్ శ్రీనివాసరావు, డాక్టర్ వంశీధర్, ఏఓ క్రిష్ణారావు

పామూరు: మండల పరిషత్ కార్యాలయంలలో సీనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగ విధుల్లో ఉత్తమ పనితీరు కనబరిచిన సీనియర్ అసిస్టెంట్ కేటీవీ నరసింహారావుకు, భవితభవన్‌లో ఉత్తమ సేవ అందించిన ఐఈఆర్టీ టి.రాజారెడ్డికి కలెక్టర్ ఎ.దినేష్‌కుమార్ ప్రశంసపత్రం అందజేశారు. పలువురు అభినందనలు తెలిపారు.

సీఎస్‌పురం (పామూరు): రిపబ్లిక్‌డే సందర్భంగా శుక్రవారం ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ఎ.దినేష్‌కుమార్, ఎస్పీ మలికా గర్గ్, జెడ్పీసీఈవో జాలిరెడ్డి, డీపీవో నారాయణరెడ్డి ప్రశంసపత్రాలు అందజేశారు. ఉత్తమ ఎంపీడీవోగా సీహెచ్.రామచంద్రావు, ఉత్తమ సర్పంచ్‌గా కోవిలంపాడు సర్పంచ్ షేక్.ఖాదర్‌బీ బుజ్జి, గిరిజన సేవకు ఉత్తమసేవగా మానవహక్కుల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ షేక్.గౌస్, ఉత్తమ హెడ్‌కానిస్టేబుల్‌గా వై.ప్రసాద్‌కు ప్రశంసపత్రాలు అందజేశారు.

హనుమంతునిపాడు: గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా శుక్రవారం ఒంగోలులో ఉత్తమ పరిపాలన అధికారిగా ఏఓ జీవీ కృష్ణారావు అవార్డు అందుకున్నారు. ఎంపీపీ గాయం సావిత్రి, ఎంపీడీఓ కె.లలిత, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, పీఆర్ ఏఈ చెన్నకేశవలు, సీనియర్ అసిస్టెంట్ మధుసూదన్‌రెడ్డి, రఘురాం అభినందనలు తెలిపారు.

పొన్నలూరు/మర్రిపూడి/సింగరాయకొండ: వృత్తిపై అంకిత భావంతో పనిచేస్తూ ఉత్తమ సేవలు అందించినందుకుగాను కొండపి నియోజకవర్గంలోని పలువురు అధికారులకు అవార్డులు దక్కాయి. గణతంత్ర దిన వేడుకల్లో భాగంగా ఒంగోలులో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మలికా గర్గ్ చేతులమీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. పొన్నలూరు తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, మర్రిపూడి మండలం కాకర్ల పీహెచ్‌సీ ఫార్మసిస్ట్ బి.శ్రీనివాసరావు, సింగరాయకొండ పీహెచ్‌సీ వైద్యాధికారి వంశీధర్, పంచాయతీరాజ్ ఏఈ కోట శ్రీహరి అవార్డులు అందుకున్నారు. సెబ్ సీఐ నరహరి నెల్లూరు కలెక్టర్ హరినారాయణ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. వీరిని ప్రజాప్రతినిధులు, సహచర ఉద్యోగులు, సిబ్బంది అభినందించారు.



సర్పంచ్ శివరామరాజును సన్మానిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్



సెబ్ సీఐ నరహరి

అనంతవరం సర్పంచ్‌కు సన్మానం

టంగుటూరు: మండలంలోని అనంతవరంలో ఇంటిగ్రేడ్ సచివాలయ సముదాయ భవనాల నిర్మాణానికి స్థలం దానంగా ఇచ్చిన ఏవీఎస్ రాజు, సర్పంచి ఉప్పలపాటి శివరాయరాజును కలెక్టర్ దినేష్‌కుమార్ ఘనంగా సన్మానించారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా ఒంగోలు పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో శుక్రువారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రశంస పత్రాలు అందజేశారు.

అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి

పీసీపల్లి: అనుమతిలేకుండా, అక్రమంగా చెట్లను నరికి సొమ్ము చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నేరేడుపల్లి ఇరిగేషన్ చెరువులో అనుమతి లేకుండా కొందరు నల్ల తుమ్మచెట్లను నరికి అక్రమంగా తరలిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రాత్రిళ్లు చెట్లను నరికి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారన్నారు.

గిరిజనులకు పౌష్టికాహారం అందజేత

ఉలవపాడు: ఇటీవల మృతి చెందిన మోచెర్ల గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ , ఉలవపాడు గ్రామానికి చెందిన కీర్తి కృష్ణ జ్ఞాపకార్థం తోటి సచివాలయ ఉద్యోగులు గిరిజనులకు పౌష్టికాహారం అందించారు. ఉలవపాడులోని కోటిరెడ్డి గుంటలోని గిరిజనులకు పండ్లు, పాలు, డ్రైఫ్రూట్స్ ప్యాకెట్లను అందించారు. న్యాయసేవా సహాయకులు పంతగాని రమేష్, గుడ్లూరు మండలం మోచెర్ల సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేతలతో దద్దాల నారాయణ యాదవ్ భేటీ

హనుమంతునిపాడు: మండల జెడ్పీటీసీ, వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజక వర్గ నూతన ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ శుక్రవారం ఎంపీపీ గాయం సావిత్రిని, మండల వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గాయం బలరామిరెడ్డిని, దాసరిపల్లి సర్పంచ్ మండల యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డిలను కలిశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేయడమే లక్ష్యం అన్నారు. కనిగిరి జెడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, మాజీ ఎంపీపీ గాయం ఈశ్వరమ్మ, దాసరిపల్లి సర్పంచ్ భవనం క్రిష్టారెడ్డి పాల్గొన్నారు.



దద్దాల నారయణను సన్మానిస్తున్న ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి

గిరిజన పాఠశాలకు సామగ్రి అందజేత

కనిగిరి రూరల్: మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం పలు సేవాహిత కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని గిరిజన పాఠశాలకు కుర్చీలు, లైట్లు, తదితర సామగ్రి అందజేశారు. కమిటీ చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాసులు, మానవతా సంస్థ అధ్యక్షుడు గుత్తి శ్రీధర్, పాఠశాల హెచ్‌డబ్ల్యూఓ రవిచంద్రారెడ్డిలు.. దాతలు పసుపులేటి వాణి, చెన్న మోహన్‌రావు, వేమా రంగాలకు కృతజ్ఞతలు తెలిపారు. మాంటిస్సోరీ పిచ్చిరెడ్డి, పసుపులేటి అరుణోధర్, ఉమాకాంత్, కోమటిగుంట్ల బాబురావు, తాళ్లూరి వెంకటేశ్వర్లు, బొగ్గరపు శ్రీనివాస్, డాక్టర్ పచ్చవ శేఖర్, గురవయ్య, వనమా వెంకట్ పాల్గొన్నారు.



కుర్చీలు, లైట్లు అందిస్తున్న గుత్తి శ్రీధర్, మానవతా సంస్థ సభ్యులు

అజాత శత్రువు డాక్టర్ కోటపాటి

పామూరు: వైఎస్సార్ సీపీ నాయకులు కీర్తిశేషులు డాక్టర్ కోటపాటి శ్రీనివాసులు అజాత శతృవు అని పార్టీ నేత కల్లూరి రామిరెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు అంబటి కొండారెడ్డి అన్నారు. డాక్టర్ కోటపాటి శ్రీనివాసులు రెండో వర్ధంతి కార్యక్రమం శుక్రవారం బొట్లగూడూరులో నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. డాక్టర్ కార్తీక్, డాక్టర్ చరణ్, వైఎస్సార్ సీపీ బూత్ కమిటీ మండల అధ్యక్షుడు గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఉడుముల రమేష్‌రెడ్డి, జొన్నలగడ్డ ప్రహ్లాద పాల్గొన్నారు.



కోటపాటి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందజేత

జరుగుమల్లి: మండల పరిధిలోని పచ్చవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గత ఏడాది 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన నేరెళ్ల శ్రీరామ్, కర్నాటి దేవహర్షిణికి గోల్డు మెడల్, రెండు గ్రాముల గోల్డు కాయిన్స్‌ను గ్రామానికి చెందిన శ్రీరామచంద్రుని మాలకొండయ్య అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.వెంకటేశ్వర్లు, మల్లిఖార్జునరావు, వైఎస్సార్ సీపీ మండల జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, నాయకులు తానికొండ బ్రహ్మయ్య, బొడ్డపాటి మాధవరావు, రావులకొల్లు పెద కోటేశ్వరరావు పాల్గొన్నారు.



పచ్చవలో విద్యార్థుల తల్లిదండ్రులకు గోల్డ్ మెడల్స్ ఇస్తున్న మాలకొండయ్య

వైభవంగా పోలేరమ్మ గ్రామోత్సవం

జరుగుమల్లి: ధర్మ ప్రచార వారోత్సవాల్లో భాగంగా కామేపల్లి పోలేరమ్మ దేవాలయంలో శుక్రవారం విశిష్ట పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాస శర్మ శాస్త్రోక్తంగా గోపూజ చేశారు. అనంతరం పోలేరమ్మ ఉత్సవమూర్తిని మేళతాళాలతో ఊరేగించారు. కార్యక్రమాన్ని ఈఓ రావెళ్ల శివశంకర్, ఆలయ చైర్మన్ సూరంపల్లి కొండయ్య, ధర్మకర్తల మండలి సభ్యులు పర్యవేక్షించారు.



ప్రత్యేక రథంపై పోలేరమ్మ అమ్మవారు